Estd. 1938
ఆంధ్రప్రభ
www.prabhanews.com Journalism first!

...వారం
... 2022
...news.com

## గుంటూరు పల్నాడు

# రూ.295 కోట్లతో లేఅవుట్‌ల అభివృద్ధి

- అమరావతిలో మరో ఎల్‌పీఎస్‌ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- జోన్-5లో పనులను ప్రారంభించిన సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్

**తుళ్ళూరు జూలై 11, (ప్రభ న్యూస్):** రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులను దశల వారీగా చేపడుతున్నామని ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సీఆర్డీఏ) కమిషనర్ వివేక్ యాదవ్ పేర్కొన్నారు. భూ సమీకరణ పథకం (ఎల్‌పీఎస్)లో కేటాయించిన లే అవుట్‌ల అభివృద్ధి పనుల్లో భాగంగా మరో మూడు ఎల్‌పీఎస్ జోన్ల అభివృద్ధి పనులను సోమవారం దొండపాడు, తుళ్ళూరు, రాయపూడి గ్రామాలలో భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగాఆయన మీడియాతో మాట్లాడుతూ రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సీఆర్డీఏ కేటాయించిన ప్లాట్లలో మౌలిక సదుపాయాల కల్పన పనులను వేగవంతంగా చేపడుతున్నామన్నారు. ఇప్పటికే జోన్-4లో అభివృద్ధి పనులు చేపట్టగా నేడు జోన్-5 (బి, సి, డి) లలో దొండపాడు, తుళ్ళూరు, రాయపూడి గ్రామాల పరిధిలో అంతర్గత రహదార్లు ఇతర మౌలికసదుపాయాల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్లాట్ల అభివృద్ధిలో ప్రధాన సదుపాయాలైన రహదార్లు, వంతెనలు, తాగునీటి సరఫరా, వరద నీటి కాలవలు, మురుగునీటి కాలవల వ్యవస్థ, మురుగునీటి శుద్ధి కర్మాగారాలు(ఎస్‌టీపీ), పచ్చదనం అభివృద్ధి లాంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ మొత్తం నిర్మాణ పనుల అభివృద్ధి ఒప్పందాన్ని మెగా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ చేపడుతుందని వివరించారు. ఏపీ సీఆర్డీఏ చేపట్టనున్న అభివృద్ధి పనులకు నిధులను సమీకరిచేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఇందుకు సీఆర్డీఏ టౌన్షిప్‌లలోని ప్లాట్లను ఇ - వేలం ద్వారా అమ్మకాలు జరుపుతున్నామని వివరించారు. రానున్న రోజుల్లో ఎల్‌పీఎస్‌ల అభివృద్ధితో పాటు రాజధానిలో ముఖ్యమైన మౌలిక వసతులు (ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) పనులను కూడా ప్రారంభిస్తామన్నారు. రాజధాని ప్రధాన అనుసంధాన రహదారి(సీడ్‌యాక్సెస్‌రోడ్డు)లోని నాలుగు కూడళ్లలో మిగిలిన పనులను కూడా పూర్తిచేస్తున్నామన్నారు.



పనులను ప్రారంభిస్తున్న కమిషనర్ వివేక్‌యాదవ్

కార్యక్రమంలో సీఆర్డీఏ అదనపు కమిషనర్ అలీం భాషా, సీఆర్డీఏ చీఫ్ ఇంజినీర్లు టి. ఆంజనేయులు, సీహెచ్. ధనుంజయ, జాయింట్ డైరెక్టర్(ఓఎం) టి. చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.సాయిబాబు, ఎస్ఈలు ఎం.గణేష్‌బాబు, డి.శ్రీనివాస్, డి.వేణుగోపాల్, బీటీ ప్రాజెక్ట్ మేనేజర్ పి.అజయ్, ఇఇ ఆర్.హనుమంత్‌రెడ్డి, డిఈ బి.శ్రీధర్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజధాని అమరావతిలో ఎల్పీఎస్ అభివృద్ధి పనులకు శ్రీకారం

● శంకుస్థాపన చేసిన సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్

తుళ్ళూరు, జూలై 11: రాజధాని అమరావతిలో మరో మూడు, ఎల్పీఎస్‌లలో (జోన్-5బీసీడీ)ల అభివృద్ధి పనులకు సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ సోమవారం శంకుస్థాపన చేశారు. జోన్ 5లో రైతుల ప్లాట్లలో మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నట్టు కమిషనర్ పేర్కొన్నారు. తుళ్లూరు దొండపాడు, అబ్బరాజుపాలెం ఎల్పీఎస్‌లలో పనులకు ఆయన భూమి పూజ చేశారు. అమరావతిలో అభివృద్ధి పనులను దశల వారిగా చేపడుతున్నామని చెప్పారు. భూ సమీకరణ పథకంలో కేటాయించిన లేఅవుట్ అభివృద్ధి పనుల్లో భాగంగా పూర్తి స్థాయి మౌలిక వసతులను కల్పిస్తున్నట్టు కమిషనర్ పేర్కొన్నారు. జోన్-5లో మెగా ఇంజనీరింగ్ కంపెనీకి పనులు అప్పజెప్పినట్టు పేర్కొన్నారు. ఇందుకు 200 కోట్లను కేటాయించినట్టు చెప్పారు. మొత్తం 12 జోన్లకు గాను 4, 5 జోన్లలో పనులు ప్రారంభించామన్నారు.



జోన్- 5 లో రైతుల ప్లాట్ల అభివృద్ధి పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్

కార్యక్రమంలో సీఆర్డీఏ ఇంజనీరింగ్, పరిపాలనా అధికారులు పాల్గొన్నారు.